ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.03.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికలను 7 దశల్లో నిర్వహించటానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలును నిన్న ప్రకటించింది. మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 9న జరుగుతుంది.
2. ఎన్నికల నియమావళిని సమర్ధవంతంగా అమలు చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, ప్రధాన ఎన్నికల అధికారులను ఎన్నికల సంఘం ఆదేశించింది.
3. తెలంగాణ లో మే 13 వ తేదీన, నాల్గవ దశలో, పోలింగు జరుగుతుంది. సికింద్రాబాద్ కంటోన్మెంటు శాసన సభ నియోజక వర్గం ఉప ఎన్నిక పోలింగూ అదే రోజున జరుగుతుంది.
4. ఆల్ ఇంగ్లండ్ బ్యాట్ మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలలో భారత క్రీడాకారుడు లక్ష్యసేన్ పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఇండోనేషియా క్రీడాకారుడు జోనాథన్ క్రిస్టీ చేతిలో పరాజయం పాలయ్యాడు.

--------

## EVE. ECI- LOK SABHA POLLS

లోక్ సభ ఎన్నికలు, నాలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల సంఘం నిన్న ప్రకటించింది. లోక్ సభ ఎన్నికలు ఏడు దశల్లో జరుగుతాయి. వచ్చే నెల 19న మొదటి దశ పోలింగ్ నిర్వహిస్తారు. దేశమంతా కలిపి జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది. వచ్చే నెల 19న మొదటి దశలో 102 స్థానాలకు, ఏప్రిల్ 26న రెండవ దశలో 89 స్థానాలకు, మే 7న మూడవ దశలో 94 స్థానాలకు, మే 13న నాల్గవ దశలో 96 స్థానాలకు లోక్ సభ ఎన్నికలు జరుగుతాయి. మే 20న ఐదవ దశలో 49 స్థానాలకు, మే 25న ఆరవ దశలో 57 స్థానాలకు, జూన్ 1న చివరిదైన

7వ దశలో 57 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో మే 13న ఎన్నికలు జరుగుతాయి. ఈ ప్రకటనతో ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చింది. దేశవ్యాప్తంగా 97 కోట్ల మంది నమోదైన ఓటర్లు, పదిన్నర లక్షల పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయనున్నారని, కోటిన్నర మంది ఎన్నికల సిబ్బంది పోలింగ్ విధులు నిర్వహిస్తారని కమిషన్ తెలిపింది. దివ్యాంగులైన వారు, 85 ఏళ్లు పైబడిన ఇతరులు ఇంటి నుంచే ఓటు వేసేందుకు వీలు కల్పిస్తున్నట్లు చెప్పారు. తీవ్ర నేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న అభ్యర్థులను ఎందుకు నిలబెడుతున్నారో రాజకీయ పక్షాలు వివరణ ఇవ్వాలని పేర్కొంది. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, తప్పుడు సమాచారం ఇవ్వడం, ధన బలం, అంగ బలం అనేవి ఎన్నికల నిర్వహణకు సవాళ్లుగా ఉన్నాయని ప్రధాన ఎన్నికల కమీషనర్ తెలిపారు. ఈ అవరోధాలను అధిగమించేందుకు ఎన్నికల సంఘం పలు చర్యలు చేపడుతుందన్నారు. పోలింగ్ రోజున దౌర్జన్యాలను అరికట్టేందుకు డ్రోన్లను వినియోగించుకుంటామని అన్నారు. ఎన్నికల్లో హింసకు, రక్తపాతానికి చోటు లేదని, ఎన్నికల సందర్భంలో ఎక్కడైనా హింస చోటు చేసుకుంటే ఎన్నికల సంఘం బాధ్యులలైన వారిపై నిర్ధాక్షిణంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. మద్యం, నగదు, ఉచిత వస్తువులు, మొదలైన వాటి పంపిణిని అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని, సంబంధిత సంస్థలకు ఆదేశాలిచ్చామని అన్నారు. ఆన్ లైన్ నగదు బదిలీలపై కూడా గట్టి నిఘా పెట్టాలని ఆదేశించినట్లు రాజీవ్ కుమార్ తెలిపారు. ప్రస్తుత లోక్ సభ పదవీ కాలం జూన్ 16తో ముగుస్తుంది. సిక్కిం, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్ లలో శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ను కూడా ఎన్నికల సంఘం ప్రకటించింది.

తెలంగాణ లో మే 13 వ తేదీన నాల్గవ దశలో పోలింగు జరుగుతుంది. సికింద్రాబాద్ కంటోన్మెంటు శాసన సభ నియోజక వర్గానికీ ఉప ఎన్నిక పొలింగూ అదే రోజున జరుగుతుంది.

NSD

**ECI- MCC**

లోకసభ ఎన్నికలు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూళ్ల ప్రకటన తర్వాత మోడల్ కోడ్

ఆఫ్ కండక్ట్ నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, ప్రధాన ఎన్నికల అధికారులకు ఉత్తర్వులిచ్చారు. ప్రచారానికి సంబంధించిన ప్రకటనలు, పోస్టర్లు, పేపర్లు, వ్రాతలు, జెండాలు, హోర్డింగ్‌లు, బ్యానర్లు తదితరాలను ఎన్నికల ప్రకటన వెలువడిన 24 గంటలలోపు ప్రభుత్వ కార్యాలయాలు నుండి, పబ్లిక్ ప్రదేశాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌ల వంటి బహిరంగ ప్రదేశాలలో 48 గంటల్లో, ప్రైవేట్ ప్రదేశాలలో 72 గంటలలోపు అన్ని అనధికారిక రాజకీయ ప్రకటనలను తొలగించాలని ఎన్నికల సంఘం పేర్కొంది. ఎన్నికల సంబంధిత అధికారిక విధిని నిర్వర్తించే అధికారులు తప్ప, ఎన్నికలకు సంబంధించిన ఏదైనా రాజకీయ పార్టీ అభ్యర్థి కాని, ఎన్నికలతో సంబంధం ఉన్న ఇతర వ్యక్తులు, ఎన్నికల ప్రచారం కోసం నిర్దిష్ట మినహాయింపులకు లోబడి అధికారిక వాహనాన్ని ఉపయోగించడంపై పూర్తి నిషేధం ఉంటుందని కమిషన్ తెలిపింది. ప్రభుత్వ ఖజానా ఖర్చుతో ప్రభుత్వం సాధించిన విజయాలను ఎత్తిచూపుతూ ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో ఎలాంటి ప్రకటనలు జారీ చేయరాదని కూడా పేర్కొంది. ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు తక్షణమే ఈ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నంబర్ 1950, వెబ్ సైట్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. ఎన్నికల కార్యకలాపాల సమాచారం, వివరాలు రేడియో, టీవీ, సినిమా, ప్రభుత్వ ఛానెళ్ల ద్వారా ప్రసారం చేయబడతాయని పేర్కొంది.

NSD

**PM SUMMIT**

ప్రపంచం మొత్తం అనిశ్చితి సుడిగుండంలో చిక్కుకున్నప్పటికీ భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో ప్రధానమంత్రి మాట్లాడుతూ, భారతదేశాన్ని ప్రపంచంలోని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడమే లక్ష్యమని అన్నారు. తాను హెడ్‌లైన్‌లను తయారుచేయడంలో పని

చేయనని, డెడ్‌లైన్‌లతో పని చేస్తానని చెప్పారు. 2014కు ముందు కేవలం కొన్ని వందల సంఖ్యలో మాత్రమే నమోదైన అంకుర సంస్థలు ఉండగా, ప్రస్తుతం ఈ సంఖ్య దాదాపు 1.25 లక్షలకు చేరుకుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఈ అంకురాలు దేశంలోని 600 కంటే ఎక్కువ జిల్లాల్లో, దేశంలోని 90 శాతం ప్రాంతంలో విస్తరించి ఉండడమే భారతదేశ అంకుర సంస్థల విప్లవానికి నిజమైన గుర్తింపు అని చెప్పారు. టైర్-2, టైర్-3 నగరాల్లోని యువత స్టార్టప్ ల విప్లవానికి నాయకత్వం వహిస్తున్నారని, చిన్న నగరాలకు చెందిన యువకుల విజయం భారత్ స్టార్టప్ విప్లవాన్ని నడిపిస్తోందని అన్నారు. ఎప్పుడూ సైకిల్‌కూడా నడపని గ్రామీణ మహిళలు ఇప్పుడు డ్రోన్‌పైలట్‌లుగా మారుతున్నారని గుర్తు చేశారు. దీని వల్ల సమాజంలో పురోగతి అనేక రెట్లుగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**NSD**

**RAJNATH-NAVY HEADQUARTERS**

ఢిల్లీలో నూతనంగా నిర్మించిన భారత నౌకాదళ ప్రధాన కార్యాలయం నౌసేనా భవన్ ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిన్న ప్రారంభించారు కఠినమైన అఖిల-భారత పోటీ ప్రక్రియ ద్వారా భవనం నిర్మాణ రూపకల్పన జరిగింది. సౌర ఉత్పత్తి వ్యవస్థలు, అధునాతన నిర్మాణ సామగ్రిని వినియోగించి కాంప్లెక్స్ అంతటా విద్యుత్తు, నీటి సంరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. అధునాతన ఆక్సీకరణ ప్లాస్మా సాంకేతికతను ఉపయోగించి సెంట్రల్ హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్ నిర్మించడం వలన సౌకర్యవంతమైన, అనుకూలమైన వాతావరణంలో సిబ్బంది పనిచేస్తారు. ఈ భవనం గ్రీన్ రేటింగ్ IVని సాధించింది. కేంద్రీకృత, సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఈ ప్రధాన కార్యాలయం వలన సముద్ర రంగంలో జాతీయ భద్రత మరింత మెరుగవుతుందని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

**NSD**

## GOVT FLNAT

దేశంలోని 23 రాష్ట్రాల్లో ఈరోజు నవ భారత్ సాక్షరత కార్యక్రమం కింద ప్రాథమిక అక్షరాస్యత, గణిత పరీక్ష FLNAT ను నిర్వహిస్తారు. 37 లక్షల మంది ఈ పరీక్షకు హాజరవుతారని కేంద్ర విద్యాశాఖ తెలిపింది. చదవటం, రాయటం, సంఖ్యా గణితంలోని ప్రాథమిక అంశాల పైనా, ఒక్కో అంశానికి 50 మార్కుల చొప్పున మొత్తం 150 మార్కులకు పరీక్ష జరుగుతుందని పేర్కొంది. 2020 జాతీయ విద్యా విధానం ప్రకారం స్థానిక భాషల్లో పరీక్ష జరుగుతుంది. సాక్షరత కార్యక్రమం కింద చండీఘుర్, పాండిచ్చేరి, లక్ష్యదీప్, గోవా వంద శాతం అక్షరాస్యత సాధించాలని భావిస్తున్నాయి. విజేతలకు జాతీయ ఓపెన్ స్కూలింగ్ సంస్థ ప్రశంసాపత్రాలను అందిస్తుంది.

**NSD**

## INS KOLKATA

భారతీయ యుద్ధనౌక INS కోల్‌కతా నిన్న చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ లో 35 మంది సముద్ర దొంగలను పట్టుకుంది. పైరేట్ ఓడ నుండి 17 మంది సిబ్బందిని ఎటువంటి గాయాలు లేకుండా సురక్షితంగా కాపాడింది. గత 40 గంటల పాటు కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌లో, భారత తీరం నుండి దాదాపు 2600 కి.మీ దూరంలో ప్రయాణిస్తున్న అండర్ అటాక్ పైరేట్ షిప్ రుయెన్‌ను INS కోల్‌కతా అడ్డగించి, పైరేట్‌లను అదుపులోనికి తీసుకుందని భారత నావికాదళం అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ ఆపరేషన్‌లో భారతీయ యుద్ధనౌక INS సుభద్ర, హై ఆల్టిట్యూడ్ లాంగ్ ఎండ్యూరెన్స్ (HALE RPA) డ్రోన్‌లు వినియోగించినట్లు పేర్కొంది.

NSD

## BADMINTON

ఆల్ ఇంగ్లండ్ బ్యాట్ మింటన్  ఛాంపియన్ షిప్ పోటీలలో భారత క్రీడాకారుడు లక్ష్యసేన్ పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఇండోనేషియా క్రీడాకారుడు జోనాధన్ క్రిస్టీ చేతిలో పరాజయం పాలయ్యాడు.

**GOVT – FLNAT**

**The** Government will conduct the Foundational Literacy and Numeracy Assessment Test (FLNAT) as part of Nav Bharat Saaksharta Karyakram today across 23 States. The Union Education Ministry said, approximately 37 lakh learners will appear for this important nationwide assessment. The FLNAT will be held in all districts of each participating State and UT. The assessment comprises three subjects - Reading, Writing, and Numeracy - each carrying 50 marks, totaling 150 marks. The Ministry said, the test will be conducted in the regional language of the learners, in line with National Education Policy 2020's focus on promoting multilingualism.

This time Chandigarh, Puducherry, Lakshadweep, and Goa are aiming to declare 100 per cent literacy through FLNAT. The test is crucial in assessing the impact of teaching-learning sessions conducted as part of the ULLAS - Nav Bharat Saaksharta Karyakram. Qualifying learners will receive a certificate issued by the National Institute of Open Schooling, recognising their achievement in acquiring foundational literacy and numeracy skills.

**BADMINTON**

And in Badminton, India's Lakshya Sen lost to Jonatan Christie of Indonesia 12-21, 21-10, 15-21 in the men’s singles semifinals of the All England Championships today. While Sen did manage to make a comeback in the second game, he faltered in the final one. Earlier, Indonesian star shuttler Anthony Ginting has entered the final in Birmingham today. Fifth seeded Ginting defeated Christo Popov of France 19-21 21-5, 21-11. Ginting will now face countryman Jonatan Christie in the summit clash tomorrow. The All England Championship will have an all-Indonesian final for the first time since 1994. <><><>

**NT. CBI-ED**

CBI has arrested brother of Sheikh Shahjahan and two others after a marathon nine hours interrogation at Nizam Palace office in Kolkata. Sheikh Alamgir the brother of Sahajahan and others were arrested on charges of attack on ED team on 5th January. They were taken to hospital for

medical check up. Another team of CBI has gone to Sarberia of Sandeshkhali this evening to interrogate acquaintances of Sheikh Shahjahan.

**RAJNATH-NAVY HEADQUARTERS**

Newly-constructed Headquarters of the Indian Navy Delhi was inaugurated by the Defence Minister Rajnath Singh yesterday. The inauguration marks a significant milestone for the Indian Navy as it establishes its first independent headquarters in Delhi. The architectural design of Nausena Bhawan was selected through a rigorous all-India Competition process ensuring the building's functionality and aesthetic appeal. Special efforts were made towards energy and water conservation throughout the complex, with the integration of solar generation systems and advanced building materials. Internally Nausena Bhawan boasts a comfortable and congenial atmosphere facilitated by a Central Heating, Ventilation & Air Conditioning system utilising Advanced Oxidation Plasma technology. The building has achieved a Green Rating IV under the Integrated Habitability Assessment (GRIHA IV), underscoring its commitment to sustainable practices. The Indian Navy provides centralised and technologically advanced headquarters that reflects the nation's commitment to maritime excellence and national security.

**PM SUMMIT**

Prime Minister Narendra Modi today asserted that India will continue to develop at a faster pace even though the entire world is caught in a whirlpool of uncertainty. Speaking at the India Today Conclave in Delhi, Mr Modi highlighted that the 'mood of the nation' is to make India the world's third-largest economy. He also said that he does not work on delivering headlines, but deadlines. Prime Minister noted that during the pre-2014 period, there were only a few hundred registered startups whereas this number stands at around 1.25 lakh today. He underlined that the real identity of India's startup revolution is that these startups are spread in more than 600 districts of the country, in around 90 percent of the area of the country. He said the youth of Tier-2 and Tier-3 cities are leading the startup revolution and the grand success of young people belonging to small cities is driving the startup revolution of Bharat. Mr Modi pointed out that village women who would never have even

ridden a bicycle are now becoming drone pilots. He said this will have a multiplier effect in the society.

**ECI- MCC**

After the announcement of Lok Sabha Elections and Assembly Elections in four States, the Election Commission has issued directions for effective enforcement of provisions of Model Code of Conduct. In a letter to Cabinet Secretary, Chief Secretaries of all States and Chief Electoral Officers, the Commission said that all wall- writing, posters, papers or defacement in any other form on government propery shall be removed within 24 hours from the announcement of elections. It added that all unauthorized political advertisement, in the form of wall writing or posters,hoardings, banners flags at public property and in public space like railway stations and bus stands shall be removed within 48 hours. All unauthorized political advertisement displayed at private property shall be removed within 72 hours from the announcement of elections. The Commission also said that there shall be a total ban on use of official vehicle by any political party, candidate or any other person connected with election except officials performing any election related official duty, for campaigning, or electioneering subiect to certain exception. It also said that no advertisements shall be issued in electronic and print media highlighting the achievements of the Government at the cost of public exchequer. The Chief Electoral Officers and District Election Officers have to take immediate action to remove or stop any advertisement, showing the achievements of the Government soon aftef the announcement of elections.The CEOs will also have to take immediate action to remove or hide the photographs of any political functionary from official websites of state department. The Commission said that the poll going states shall have a complaint redressal mechanism based on website and call center. The toll free number of call center is 1950. Publicity of major election activity would be given and for this purpose necessary information will be disseminated through radio, tv, cinema and government channel to display voter education material.

**INS KOLKATA**

Indian warship INS Kolkata successfully cornered and coerced all 35 pirates to surrender today, ensuring the safe evacuation of 17 crew members from the pirate vessel without any injury. In an

official statement, the Indian Navy said, in the rescue operation, which lasted for the last 40 hours, INS Kolkata intercepted the under-attack pirate ship Ruen, sailing almost 2600 km from the shores of the Indian Coast, and forced the pirate ship to stop through calibrated actions. In the action to safely rescue the crew members and take full control of the distressed vessel, the operation was supported by the Indian warship INS Subhadra, High Altitude Long Endurance (HALE RPA) drones, P8I maritime patrol aircraft, and MARCOS PRAHARs airdropped by C-17 aircraft. Later, the vessel was also sanitized for the presence of illegal arms, ammunition, and contraband.<>

**NET/2330 HRS**

**BADMINTON**

And in Badminton, India's Lakshya Sen lost to Jonatan Christie of Indonesia 12-21, 21-10, 15-21 in the men’s singles semifinals of the All England Championships today. While Sen did manage to make a comeback in the second game, he faltered in the final one. Earlier, Indonesian star shuttler Anthony Ginting has entered the final in Birmingham today. Fifth seeded Ginting defeated Christo Popov of France 19-21 21-5, 21-11. Ginting will now face countryman Jonatan Christie in the summit clash tomorrow. The All England Championship will have an all-Indonesian final for the first time since 1994. <><><>

**NET/CB/2249 HRS**